సుధ 'చాలునా ?' అని మళయాళపు గట్టుచీర జుట్టుకొని–
"నాథా ! ఏది నటనయైనప్పటికి నా కళ్లనీరు దిరిగినది మాత్రము నటనముకాదు. అది త్రికరణ శుద్ధిగ గార్చిన కన్నీరు. నాతో మాటలాడకుడు, నన్ను పలకరించకుడు అనుచు మిమ్ములను నిష్కారణమ్ముగ నలయించి వెంటనే దానికి నొనరింపదగు ప్రతిక్రియ దోపమి వెళ్లిగ గ్రుడ్ల డిరిగిన బాష్పసందోహమది—అపైని మీ రేమనుకొన్నను సరే" అనుచు గదినుండి నిష్క్రమించెను సుధ. నిష్క్రమించిన సుధ చెవులం బడునట్లు శరచ్చంద్రుడు "ఏమను కొన్న నీవు నీవే" అని నేలబడిన నెమిలికన్ను నెత్తి యెప్పటియట్ల చిత్తరువుల సంపుటంబునం బెట్టి "ఈసునబుట్టి డెందమున హెచ్చిన శోకదవానలంబుచే గాసిలియేడ్చె బ్రాణ విభు గట్టెదుటన్ లలితాంగి పంకజ శ్రీసుఖమైన మోముపయి చేల చెఱంగిడి బాలపల్లవ గ్రాస కషాయ కంఠకలకంఠ వధూకల కాకలీ ధ్వనిన్" అనుచు బారిజాతాపహరణము నందలి పద్దెముం జదువుకొనుచు గిటికిగుండ కనంబడు చిగురుటాల లోని పికాంగన స్వరంబు కలికిదేనని యనుకొన్నాడు. మిగిలిన దంతయు మరచిపోయినాడు.

... ... ... ... ...

## దొంగల భయం

త్రిమ్మాపురంనుంచి రెండెడ్ల సవారీ బండి వచ్చిందీ అంటే ఇంట్లో కుఱ్ఱాళ్ళందరికీ సరదా. ఏమా ఆ బండిమీద పోల్నాడు చెఱుకు, తేనె పాకం చట్టి, పెద్దాపురీ బెల్లం అన్నీ తియ్యని సరుకులే దిగేవి. మరిక్కడవన్నీ తినేశేశేవాళ్లం.

• అలాంటి బండిమీద వొత్తుగా ఓమాటు గడుకొయ్యా పైకంటా వట్టిగడ్డి పరచి చాపేసి ఆబండిమీద కుఱ్రాళ్లనందరినీ ఎక్కించుకుని కొంతదూరం వెళ్లేక "దిగండి, మీరంతా దిగండి" అన్నాడు

వెంకట్రామయ్య మామ. మేం దిగం అంటే మేం దిగం అన్నారు. "అయితే పెద్దాపురం రోడ్డుని దొంగలు కొడతార్రోయి, వెఱ్ఱివెంగళప్పల్లారా! దిగండి దిగండి" అంటూ మావూళ్లో పిల్లలపిడుగునాబడే యొకానొక బ్రాహ్మణోత్తముడు పాపయ్యగారు—అలా ఆవెంకట్రామయగార్ని సాగనంపుతూ కేకేసి యొక్కొక్కళ్ళనే అందర్ని దింపేసారు. నేను ఒక్కణ్ణే గడుకొయ్యట్టుకుని ఆయనెంత లాగినా దిగజారక "చీకటి పడకుండా చేరుకుంటాం; చీకటి పడకుండా చేరుకుంటాం" అన్నాను.

వెంకట్రామయ్య మామ ఏమన్నాడో పాపయగారితో ఆయన నన్నొదిలేసి తక్కిన వాళ్ళనందరినీ తరుముకుంటూ వెనక్కి గెంటుకు పోయినారు. "అమ్మతోటి నాన్నతోటి చెప్పాలా? నేను వస్తున్నానని—నీతో—" అని అడిగాను వెంట్రామయ్య మామను. ఆయన బండి చక్రంమీద అడుగేసి కొయ్యపట్టుకు వెక్కుతూ బండివాణ్ణి కాడి లేచిపోకుండా చూడంటూ వుంటే—"ఆమాటే చెప్పేను పాపయ్యగారితో - ఇంటిదగ్గర చెప్పమని నిన్ను నేను తీసుకువెడుతున్నానని" అన్నాడు.

ప్రపంచంలో నాకానాడు ఆ వెంకట్రామయ్య మామంత మంచివాడు మరి కనబడలేదు.

అతణ్ణి "పైకింకా జరగొచ్చు చోటుంది - చోటుంది, నీవూ నేనేగా" అంటూ ఆ తక్కిన కుర్రవాళ్లందరికంటే అదోవిధమైన యాధిక్యత నాయందు ఉందనుకుంటూ బండివాణ్ణి "తోలు గబగబా తోలు" అన్నాను. రెండెడ్లునూ రెండుతోకలూ పట్టుకొని ఒకేపర్యాయము చల్ చల్ అన్నాడు బండివాడు. ఒక్కమాటు ఒడళ్లు జలదరించుకొని గమ్మున ముందుకు బండిలాగినయి ఎడ్లు.

"బండి రోడ్డంటపోనీక రాగంపేటమీదుగా పోనిమ్మన్నాడు" బండివానితో మామ, అదీ ఒకందుకి మంచిదేననుకున్నాను. ఏలా

6704

పొడుగునా చురుగ్గా నడుస్తాయన్నమాటేమిటి? చీకటిపడకుండా తిమ్మాపురం చేరుకుంటామన్న మాటేమిటి?

కాని రాగంపేట వెళ్ళేసరికి ఓ గుమ్మంలో బండాపమని దిగి వెంకట్రామయ్య మామ బండివానితో “బండి నెమ్మదిగా పోనిస్తూ వుండు ఇప్పుడే కలుసుకుంటాను” అన్నాడు. బండివాడు ‘చిత్తం’ అన్నాడు.

బండి మెల్లిమెల్లిగా పల్లెటూళ్ళ అడ్డబాటలంటే వెడుతూ వుంది. ఎంతకూ రాడు వెంట్రామయ్యమామ. బండి చురుగ్గా తోలమంటే రానియ్యండి వెంకట్రామయ్యగార్ని రానియ్యండి” అన్నాడు బండివాడు. కాస్సేపుండి మళ్ళీ ప్రేరేపించాను బండివాణ్ణి. “కాస్తంత అదలకించు, మువ్వలు కట్టినందుకన్నా అదలకించరా చప్పుడవ్వాలా వద్దా?” అన్నాను. అలాగే నడుస్తూ వుంది బండి నిదరోతూవున్నట్టోగడియ, ఉలిక్కిపడ్డట్టు ఓగడియ. పొద్దుకునికి పోయింది “ఇంకా రాలేదేమిటిరా” అన్నాను బండివానితో. బండివా డిలా చెప్పేడు కాస్సేపు.

వెంకట్రామయ్యగారి దసలు ఈవూరే రాగంపేట. ఇక్కడ వీరికింకా ఇప్పుడు ఒక పాటిపెఱడూ పడిపోతూవున్న ఇల్లూ వున్నయి. ఆ పెఱటిలో ఒక తాడిచెట్టూ, రెండు కొబ్బరిచెట్లూ తక్కినవన్నీ పోయినా తాము పడిపోక చెడిపోక ఏటేటా కాస్తూ వుంటాయి. మఱి పెరడొకడి కూరికే చేసికోరా అని ఇస్తే వాడందులో పచ్చిమిఱప మొక్కలు, నీటివంగ పాదులువేసి రవంత పచ్చపచ్చగా చూపిస్తూవుంటాడు. తానాసంతా వాటి కాపువల్ల బేడ్డబ్బులు తెచ్చుకుంటూ వుంటాడు. బహుశా వెంకట్రామయ్యగారు అక్కడ ముంజెలుకొట్టించి ఆ కొబ్బరికాయ లోపది వలిపించి ఇన్ని పచ్చిమిరపకాలు పుణుక్కొని అవన్నీ బుజాన్నేసుకుని నెమ్మదిగా అడుగులో అడుగేసుకుంటూ

"అపునవును పచ్చిమిరపకాయలువుంటే ఆయనకింకేమీ అక్కరలే. ఉత్తవే కొఱికేశాస్తాడు" అన్నాను. ఇంకా పెళ్ళికాలే. బ్రహ్మచార్లు ఆయన అన్నాడు. పెళ్ళి అయితేనో అన్నాను. "పచ్చిమిరప కాయల్లో ఉప్పుకలిపి సన్నికలమీద నూరుకు తినాలన్నైనా బుద్ధి పుడుతుందని" అన్నాడు.

ఇలా మాట్లాడుకుంటూ పోతూవుంటే మాకెదురై ఓ గాజుల బజ్జీ మాలారం చప్పుడు చేసుకుంటూ 'పిల్లలుడితేనో' అన్నాడు "అప్పుడు వంకాయ ఇగురు పచ్చట్లో ఉప్పు, పచ్చిమిరప కాయలు కలుపుకుతిన బుద్ధిపుడుతుందేమో" అన్నాను.

నాకేసి చూచేడు గాజులమలారపతడు. "ఏమండో అబ్బాయిగారూ! మీరు చిన్నప్పుడు మా గాజులవంటకం దగ్గరకు వచ్చి చిన్నచిన్న ఉంగరాలు చేయించుకూ పెట్టుకునేవారు కాదండీ! మరచిపోయారూ?" అన్నాడు. 'నాకేం జ్ఞాపకంలేదు' అన్నాను. "చూడండీ! ఇలాంటి వుంగరాలు" అని చూపించేడు. కొద్దికొద్దిగా జ్ఞాపకంవచ్చింది. ఎప్పుడో ఆ ఊళ్లో మకాంచేసినట్టు గాజువుంగరాలు చిటికెనవ్రేళ్లకు పెట్టుకున్నట్లున్ను—బండివా డన్నాడు. "చూపిస్తేకాదు. ఒకటివ్వాలి" అన్నాడు. "నీకా? ఆయనకా?" అన్నాడు అబ్బి. "నాకూ ఆయనకూ కూడా" అన్నాడు బండివాడు. "నీక్కాదుగాని అబ్బాయిగారికిస్తాను. ఎప్పుడైనా పెద్దోరైవస్తే నాకేమన్నా బహుమతీ ఇస్తారు" అంటూ ఒక చిట్టిగాజు వుంగరం నా చిటికెనవ్రేలిచివర్ని తొడిగి "వెడతా నండీ" అన్నాడు అబ్బి. "నీకెదురైతే వెంకట్రామయ్యగార్ని త్వరగా రమ్మనవోయి సందలడింది" అన్నాను నేను. "ఎందు కండీ! ఆయనకు రెండడుగులు ఈదూరం. ఎంతదూరమన్నా నడిచేస్తారు. ఆయనకోసం బండి నెమ్మదిగా పోనియ్యక్కరలేదు. సందెలడి పోతూంది, పోనీయమ్మా! పోనీయి! ఓబండి అసామీ" అని హెచ్చరించాడు అబ్బి. నేను దాంతో ఎడ్లకేసి తిరిగి వాటి [illegible] టిర్‌టిర్ పప అన్నాను. బండివాడు

మీకెందుకండీ శ్రమ? నేతోల్తానంటూ” కమిచీదెబ్బలోరెండు దాపటదాన్ని రెండు వెలపటదాన్ని కొట్టాడు. ఓ! అవింక పరుగుచ్చుకున్నాయి. గుముకు గుముకు పుంతంటే మట్టిబెడ్డలు చితికేటట్టు దుమ్మురేగేటట్టు బండి లాగాయి.

నాదంతా ముందుచూపుగానే వుంది. చీకటిపడిపోయింది. “పోనియ్యి! మళ్ళీ తోకలొదిలేస్తున్నావు” అంటూ కూడా బండి వాణ్ణి ప్రోత్సహిస్తూ ప్రయాణంలో తన్మయుణ్ణయి పోయినాను.

గబుక్కున ఓకాడ బండివాడు “జాగ్రత్తండోయ్! రోడ్డొస్తూంది!” అన్నాడు. హడిలిపోయి “ఆపు! ఆపు! బండాపు!” అని వెనక్కిచూచా; దూరాన్నే వెంకట్రామయ్య మామ వస్తూ వున్నాడు. “రా! రా! దబ్బునరా!” అని గొంతుకచించు క్కేకేశాను. వెంకట్రామయ్యగారు “పోనీయండి వస్తావస్తా” అన్నట్టు చెయ్యూపడమేగాని గబగబారాడు.

ఎడ్లు ఒక్క ఉడాటున బండిని ఏదో ఎక్కించినయి. బండివాణ్ని “వెధవా! ఆపమంటే అంత హడలేమిరా?” అంటూ గుబాలున దూకినాను. నేను దూకీదూక్కుండానే అంటే నేను బండిచక్రానికీ భూమికీ మధ్యనుండగానే అకూసంత అంతా రాళ్ళాన్ని ఆందోళన పూర్వకంగా ఆలోచిస్తూ వుండగానే బండి బళ్ళీ పల్లంలోకి దిగిపోయింది.

బండివాడు “ఏంటండి అబ్బాయిగారూ! అంతభయం. ఏంచూసి జడుసుకున్నారండీ?” అని బండిదిగి వెనక్కివచ్చి “లేదులేండి లేదులేండి” అంటూవుంటే వెంకట్రామయ్యగారు వచ్చి కలుసుకుని ఆయన బుజాన్నివున్న 6 కొబ్బరికాయలు జారిపోతూవున్నా, కండువాకొంగునున్న పచ్చిమిరపకాయలు విడిపోతూవున్నా సరుదుకోకుండా నాదగ్గరకువచ్చి బండివానితో “ఏంజరిగిందిరా? ఏంచేశావు? బండి బోల్తాకొట్టిందా? ఏమిటి?” అన్నాడు. బండివాడు “ఏమిలేదండి. రోడ్డొచ్చింది జాగ్రత్తన్నా

నండి. అనేసరికి అబ్బాయిగారు కంగారు బడ్డారు. నేనేం చెయ్య్యలేదండి ” అన్నాడు.

వెంకట్రామయ్య మామ “ ఏం నాయనా ఏం? ” అన్నాడు నన్ను బుజ్జగిస్తూ. “ పాపయ్యగారు పెద్దాపురంరోడ్డు మీద దొంగల భయం అన్నారు. బండివాడు రోడ్డొచ్చింది జాగ్రత్తంటాడే గాని బండి ఆపడు. నిన్ను రమ్మంటే నీవు గబగబా వచ్చేవు కావు మామయ్యా! నేనేం చేసేది? బండి దూకేశాను. పుంతలో నిల్చుందామని నీవు వచ్చినాక రోడ్డెక్కుదామని దూకేశాను ” అన్నాను. “ మరి దూకినా రోడ్డుమీదో వున్నావు! ” అన్నాడు మామ నవ్వుతూ. “ ఆమాటలు బండివాణ్ణడుగు. వాడాపందే వెధవ బండాపందే ” అన్నాడు. ఆపాళంగా వెంకట్రామయ్య మామ నా వీపుతట్టి బండివాణ్ని “ వెధవా! కుఱ్ఱనాగమ్మను హడలుకొట్టావు! ” అన్నాడు. బండివాడు “ అబ్బే! లేదండి. పుంతలోనుండి మెఱక్కు రోడ్డెక్కుతూవుంటే బండి కుదిపిస్తుంది గదా గడకొయ్య పట్టుకుంటారని జాగ్రత్తన్నాను ” అన్నాడు బండబ్బి. వెంకట్రామయ్య మామ నా చెయ్యిచూచి “ పులకరంగా లేదుగదా నాయనా! ” అని బండివానితో “ చవటా! ఇంటిదగ్గరకు వచ్చి బెదరగొట్టావు బిడ్డని ” అన్నాడు. బండివాడన్నాడు. “ అబ్బాయిగారికంత భయమనితెలిస్తే రోడ్డనక ఇదీపుంతే అని అనుందును. రోడ్డంటే పెద్దాపురంనుంచి జగ్గంపేటకు తిన్నగా పోతే రోడ్డుగాని ఇది పుంతేకదండీ? కాట్రావులపల్లికి తిమ్మాపురానికీ మధ్యవున్న పుంతేకదండీ. ఇదీ పుంతే అని అనుందును” అన్నాడు. నేనూఅకే తోవలోసంపాదించిన నా గాజుంగరంకేసి చూసుకుంటూ “ ఉంది మావా! ఉంది! పోలేదు. దొంగలపాలు కాలేదు ” అన్నాను. ఏమిటన్నాడు మామ “ నా గాజుంగరం ” అన్నాను.

“అంత భయం గాజుంగరం తెచ్చిపెట్టింది నీకు చూచేవా?” వెంకట్రామయ్య మామ. “ లేదు. రోడ్డనడంవల్ల ” అన్నాను నేను.

"కాదు అదిలో పాపయ్యగారు పిఱికిమందు వేయడంవల్ల" నన్నాడు బండబ్బి. అవన్నీ కావు. ఇంతకూ చీకటిపడ్డం కారణమన్నట్టు ఎవరో లాంతరువేసికుంటూ వూళ్లోనుంచివచ్చి మాబండికి తోవ చూపుతూ తీసికొనివెళ్లినారు.

అవునన్నాను. భయం గియం పోయింది.

ఎవరతడన్నాను వెంకట్రామయ్యమామను. "మనకోసమే వచ్చేడు. గొల్లగంగన్న. మనింట్లో పాలుపితికేమనిషి" అన్నాడు మామ. గంగన్న "ఎడ్లమువ్వల చప్పుడు గల్లని ఇంటిదాకా వినిపిస్తే-ఎప్పుడూ వినబడలేదింత ఒడుదుడుగ్గా-బండికేదో మోసం వచ్చింది అని లాంతరేసుకు వచ్చాను. అబ్బాయిగారా? పెదెంకట్రావుగారా?" అన్నాడు.

... ... ... ... ...

# మేనల్లుని కక్కుర్తి

రైలుబండి ఎంత కుశలంగా వుంటుందో అంత కుశలంగా వుంటుంది రైల్వేఉద్యోగస్థులు కాపురముండే బస—సరిగా ఓ మగడూ ఓ పెళ్లాం పడుకోవడానికన్నా సరిపోతుందో లేదో అన్నంత పడగ్గది, దాని పక్కనే సామాను పెట్టుకోవడానికీ భోజనాలు చేయడానికీ రెండింటికీ కలిపి ఓగది, అగది కిసుకుంటా వంటగది, గజం గజన్నర చతురపుది ముందుకో చిన్న వసారా, వసారా కెదర అసుకుంటా ఓ నీళ్లోసుకునే పెరడు-అటువంటి బసలో టిక్కెట్టు కలక్టరుత్ర్యంబకం యొక్క కాపురం. మరో చుట్టం పక్కంవస్తే వసారాకో తెరేసి వసారాలో వడ్డించవలసిందే. నిదర కింకోతావు స్టేషన్ విశ్రాంతిగదిలో కుర్చీలోనో, టిక్కెట్లు అమ్మే గదిలో బల్లమీదనో చూపించాలిసిందే.

త్ర్యంబకానికి శ్రీరామారావు మేనల్లుడు. ఒకనాడు శ్రీరామారావు త్ర్యంబకాన్ని చుట్టపుజూపుగా చూడ్డానికొచ్చి, రాత్రి భోజనం